




విద్యుత్ బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-నెల్లూరు :విద్యుత్ బకాయిల వసూళ్లపై సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలనిఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ రెవెన్యూ, ఇంటర్నల్ ఆడిట్ కోట రాజశేఖర్ ధర్మజ్ఞాని పేర్కొన్నారు. గురువారం రూరల్స్ డివిజన్ నందు ఆయన పర్యటించి అనంతరం ఎస్ఈ వి.విజయన్‌తో సమావేశం నిర్వహించారు. బుజబుజ నెల్లూరు లో డిస్కనెక్షన్ లిస్ట్ ను తనిఖీ చేశారు. డి.సి.లిస్ట్ ఎక్కువుగా ఉంటుందని దానిని తగ్గించాలని తెలిపారు. జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ , సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ శేషాద్రి బాలచంద్ర , రూరల్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ. సోమశేఖర్ రెడ్డి , నగర ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.శ్రీధర్ ,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భాను నాయక్, అసిస్టెంట్ ఇంజనీర్ రాజబాబుఉన్నారు.



మాట్లాడుతున్న విద్యుత్ అధికారులు

పల్లె రోడ్లకు కప్పం కట్టాల్సిందేనా..!

టోల్ పన్నులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ - అధ్వానమైన రోడ్డుపైనా బాదుడా..

పభుత్వ పాలకులు ప్రజల నుంచి ఏదొక రూపంలో పన్నులు లాక్కుంటారు..గత ప్రభుత్వం చెత్తమీద పన్నులు వేసింది..మీరు పన్నులు కడితే చెత్త శుభ్రం చేస్తామని మెలికపెట్టింది..కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రోడ్లు వేగంగా అద్దంలా తయారు చేయాలంటూ పిలుపిచ్చారు..గత ప్రభుత్వంలో గుంత రోడ్డుపై ఇబ్బందులు పడ్డ జనం ఆనందపడ్డారు. మన పల్లె రోడ్లు బాగుపడతాయని మురిసిపోయారు. ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు ఇటీవల అసెంబ్లీలో బాంబు పేల్చారు. గ్రామీణ రోడ్ల మీద టోల్ పన్నులు వసూలు చేస్తామని ప్రకటించారు. జాతీయ రహదారి ఎక్కాలంటే టోల్ టాక్స్ కట్టాలని భయపడి కొందరు, అడ్డదారిలో ప్రయాణం చేస్తారు. ఇప్పుడు తమ ఊరు రోడ్లపైనా పన్నులు అనడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ప్రజల నుంచి పన్నులు రాబట్టుకోవడానికి కూటమి ప్రభుత్వం కొత్త కొత్త ఎత్తులు వేస్తుంది. ఎన్నికలకు ముందు జగన్ విధించిన పన్నులపై గగ్గోలు పెట్టారు. ట్రూఅప్ ఛార్జీలు, స్మార్ట్ మీటర్లు, ఇతర పన్నులు పెంచిందని చెప్పిన నేతలు ఇప్పుడు అదే బాట పడుతున్నారు. మున్సిపాలిటీలు, పట్టణాల్లో పన్నులు రాబట్టుకోడానికి మంత్రి నారాయణ ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గ్రామీణ రోడ్ల పైనా టోల్ ట్యాక్స్ వసూళ్ల చేస్తామని ప్రకటించారు. ఇప్పుడు గ్రామీణ ప్రజల్లో ఆందోళన నెలకొంది. జిల్లా వ్యాపితంగా 38 మండలాల పరిధిలో 720 గ్రామ పంచాయతీల్లో సుమారు 24.69 లక్షల జనాభా ఉన్నారు. ఇటీవల కాలంలో వాహనాలు భారీగా పెరిగాయి. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ రంగంలో కొత్త కొత్త యంత్రాలు వచ్చాయి. ట్రాక్టర్లు, వరి కోసే యంత్రాలు, వరి నాటే యంత్రాలు, జెసిబిలు, టిప్పర్లు, ఇలా అనేక అవసరాలకు గ్రామీణ రోడ్లను వాడుతున్నారు. జిల్లాలో 8255 కిలోమీటర్ల రోడ్లు ఉన్నాయి. ఇందులో



మైపాడు రోడ్డు..

సిమెంట్ రోడ్లు 2409 కిలో మీటర్లు, 3684 కిలో మీటర్లు తారురోడ్లు, 384 మెటల్ రోడ్లు, 1776 మట్టిరోడ్లు ఉన్నాయి. ఇందులో ఆర్ అండ్‌బి రోడ్లు 2619 కిలో మీటర్లు ఉన్నాయి. 1459 కిలో మీటర్లు నిర్వహణ ఉండగా, 710 కిలో మీటర్ల అధ్వానంగా ఉన్నాయి. ప్రభుత్వం చెబుతున్నట్లు పిఆర్, ఆర్అండ్‌బి రోడ్లపై టోల్ ట్యాక్స్ వసూళ్ల చేసే అవకాశం ఉంది. ప్రజల జీవన విధానం అంతంత మాత్రంగా ఉన్న రోజుల్లో రోడ్లపై పన్నులు వేయడాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇది జరిగితే గ్రామీణ ప్రాంత ప్రజలు రోడ్లపైకి తమ వాహనాల్లో రావడానికి భయపడే పరిస్థితులున్నాయి.

2003 నుంచే టోల్ ట్యాక్స్‌లు..!

దేశంలోనే తొలిసారి టోల్ ప్లాజాలు ఏర్పాటు చేసి, రోడ్లపై తిరిగితే పన్నులు వసూళ్ల చేస్తామని ప్రభుత్వం చూపించింది. 2001 అక్టోబర్‌లో అప్పటి బిజెపి ప్రభుత్వంలో కేంద్ర జాతీయ రహదారుల మంత్రి ఖందూరి, అప్పటి ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబునాయుడు ఓజిలి వద్ద జాతీయ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మలేషియా, సింగపూర్ తరహారోడ్లు నిర్మాణం చేస్తున్నామని ప్రకటించారు. జిల్లా ప్రజలంతా సంతోషపడ్డారు. మన ప్రాంతానికి నాలుగు లైన్లు రోడ్లు వస్తున్నాయని సంబరపడ్డారు. 2003లో జిల్లాలోని వెంకటాచలం, బూదనం, సూళ్లూరుపేట, ప్రాంతాల్లో టోల్ ప్లాజాలు ఏర్పాటు చేశారు. అప్పుడు తెలిసింది. అందమైన రోడ్లపై పన్నులు చెల్లించి తిరగాలని, ఇప్పుడు నెల్లూరు - ముంబయి జాతీయ రహదారి, నాయుడుపేట- తిరుపతి, నెల్లూరు - విజయవాడ ప్రాంతాల్లో ప్రతి 50 కిలో మీటర్లు టోల్ ప్లాజాలు వచ్చాయి. ఇటీవల ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ గ్రామీణరోడ్లు, అందంగా తయారుచేస్తామని ప్రకటించారు. కొంత నిధులు విడుదల చేశారు. ఇప్పుడు సిఎం ఉచితం కాదు, పన్నులు చెల్లించాలని చెప్పడంతో ఏయే రోడ్లకు, ఎంత టోల్ విధిస్తారో అని ఆందోళన చెందుతున్నారు. మన ఊరు రోడ్లపై మనం పన్నులు కట్టాలా అంటూ పెదవి విరుస్తున్నారు.



డ్రెయినేజీ పనులు పరిశీలిస్తున్న ఎంపిడిఒ వెంకటేశ్వరరావు

డ్రెయినేజీ పనులు పరిశీలన

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరు బిసి కాలనీలో డ్రెయినేజీ పనులను ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు, సర్పంచి పాలకీర్తి శంకర్ గురువారం పరిశీలించారు. కాలనీలో మురుగునీరు నిల్వ ఉండటం వల్ల చెత్త పేరు పోవడంతో దోమలు విపరీతంగా పెరిగి స్థానికుల కంటి మీద కునుకు లేకుండా చేశాయని గ్రామస్తులు అధికారులు దృష్టికి తీసుకొచ్చారు. దీంతో స్పందించిన ఎంపిడిఒ, సర్పంచ్ శంకర్, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, బిసి కాలనీకి చేరుకొని పారిశుద్ధ పనులు చేపట్టి వెంటనే పరిశుభ్రం చేయాలని పరిశుద్ధ కార్మికులకు తెలిపారు. వారు వెంటనే రంగంలో ఒక దిగి పనులు చేయ టంతో కాలనీ వాసులు ఊపిరి పీల్చుకున్నారు. డ్రెయినేజీ వ్యవస్థ ద్వారా మురుగ నీరు పోయేందుకు ఏర్పాట్లు చేయాలని స్థానికులు అధికారులకు విజ్ఞప్తి చేశారు.




మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ కార్తీక్

జిల్లా పారిశ్రామికాభివృద్ధికి సహకరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు :జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు ప్రతి ఒక్కరు ఇతోధికంగా తోడ్పడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ సంబంధిత అధికారులను కోరారు.గురువారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో జిల్లా పారిశ్రామిక మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ పరిశ్రమలకు సంబంధించిన భూ సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. జిల్లాకు మంజూరైన క్లస్టర్ల సమస్యలపై దష్టి సారించి, తొందరలో గ్రౌండింగ్ అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ప్రింటింగ్ మరియు నోట్‌బుక్ తయారీ క్లస్టర్ కు సంబంధించి రెవిన్యూ, అటవీ శాఖ అధికారులు ఉమ్మడి తనిఖీలు నిర్వహించి తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ శాఖల్లో పెండింగ్లో ఉన్న అనుమతులను పరిష్కరించుటకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. డి ఐ సి జియం మారుతి ప్రసాద్, ఎ పి ఐ ఐ సి జెడ్ యం శేఖర్ రెడ్డి, నెల్లూరు ఆర్ డి ఒ అనూష, డిపిఓ శ్రీధర్ రెడ్డి, డ్వామా, డి ఆర్ డి ఎ, ఎ పి యం ఐ పి పిడిలు గంగా భవాని, నగరాజ కుమారి, శ్రీనివాసులు, కార్మిక శాఖ డిసి వెంకటేశ్వర్లు, సభ్యులు ఎపికె రెడ్డి పాల్గొన్నారు.

'ఆధార్' నమోదు పరిశీలన

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :గుడ్లూరు మండలంలోని గుండ్లపాలెం గ్రామంలో సచివాలయం వద్ద గురువారం జరిగిన ఆధార్ క్యాంప్‌లో 28 ఆధార్ నమోదు కార్యక్రమం జరిగింది. ఎంపిడిఒ వెంకటేశ్వర రావు పరిశీలించారు. డిజిటల్ అసిస్టెంట్ నల్లబోతుల హరినాథ్. రాజేష్ ఈ కార్యక్రమంను ప్రారంభించారు.



స్కానింగ్ కేంద్రాల్లో తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు :పిసిఅండ్ పిఎన్‌డిటి యాక్టు అమలులో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఎం.పెంచలయ్య ఆదేశాల మేరకు ఆ శాఖ అధికారుల బృందం నగరంలోని పలు స్కానింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. గురువారం చేపట్టిన తనిఖీలల్లో సదరు అధికారులు స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులను ఎట్టి పరిస్థితులలోనూ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించరాదని, అట్లు చేసిన ఎడల గర్భస్థ లింగ నిర్ధారణ నిషేద చట్టం (పిసి అండ్ పిఎన్‌డిటి) ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా లేప్రోసి ఎయిడ్స్ క్షయ నివారణాధికారి డాక్టరు షేక్ . ఖాదర్ వలి, జిల్లా మాస్ మీడియా అధికారి కె. కనకరత్నం, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ - ఎన్ హెచ్ ఎం డాక్టరు ఎం రమేష్, జిల్లా సర్వేలెన్స్ అధికారి డాక్టరు ఎస్ భాస్కర్ ఉన్నారు.



జామాయిల్ రైతులకు నష్టం

ప్రజాశక్తి-కందుకూరు

ప్రభుత్వ విధానాల ఫలితంగా జామాయిల్ రైతులు రూ. 200 కోట్ల మేర నష్టపోయారని ఎంఎల్‌సి తూమాటి మాధవ రావు గురువారం శాసనమండలిలో ధ్వజమెత్తారు. శాసన మండలి సమావేశాల్లో భాగంగా తూమాటి మాధవరావు మాట్లాడుతూ 2024 నవంబరు11తేదిన న జామయిల్ కు సంబంధించి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ,వన సంరక్షణా సమితి కలసి మొత్తం 3669 హెక్టార్లకు గానూ 1,02,485 టన్నులు మాత్రమే చూపిస్తూ టెండర్లు కాల్ ఫర్ చేశారన్నారు., వాస్తవముగా 3669 హెక్టార్లకు గాను 3,66,900 టన్నులు దిగుబడి వస్తుందని, ఇంత వ్యత్యాసం వల్ల రైతులు ముఖ్యంగా గిరిజనులు షుమారు 200 కోట్ల రూపాయలు నష్టపోతున్నారని ఎమ్మెల్సీ తూమాటి మాధవ రావు ప్రశ్నించారు. రైతులకి,గిరిజనులకి నష్టం కలిగే ఆ టెండర్లను రద్దు చేసి రైతులు నష్టపోకుండా మళ్లీ టెండర్లను పిలవాలని ఎంఎల్‌సి తూమాటి మాధవ రావు కోరారు.



మాట్లాడుతున్న ఎంఎల్‌సి తూమాటి మాధవరావు

కార్పొరేషన్‌లో కారుణ్య నియామకం

ప్రజాశక్తి-నెల్లూరు :నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలో పబ్లిక్ హెల్త్ వర్కర్ గా విధులు నిర్వహిస్తూ మరణించిన కల్లూరి. రమణయ్య స్థానంలో అతని కుమారుడు కల్లూరి. చెంచయ్యకు కారుణ్య నియామకం కింద పబ్లిక్ హెల్త్ వర్కర్ గా నియామకం కల్పిస్తూ కమిషనర్ సూర్య తేజ గురువారం ఉత్తర్వులను అందజేశారు. కార్యాలయంలోని కమి షనర్ చాంబర్లో జరిగిన సంబంధిత విభాగం సూపరింటెండెంట్ సులోచన పాల్గొన్నారు.



చెవి నొప్పి గురించి వివరిస్తున్న దశ్యం

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని పేడూరు ప్రాథమిక పాఠ శాలలో గురువారం ఉచిత చెవి పరీక్ష శిబిరం జరిగింది. సెయిల్ ఎనర్జి ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఈ శిబిరంలో వరిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య సిబ్బంది విద్యార్థులకు చెవి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీహెచ్ ఎ ఖాజాబీ, ఏఎన్ఎం సుశీల, హెల్త్ అసిస్టెంట్ అల్తాఫ్ అ హ్మద్, ఆశా వర్కర్లు సుశీల, జయమ్మలు చెవి సమస్యలు, నివారణకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రధానోపాధ్యాయులు తిరిపాలు, ఉపాధ్యాయులు, సెయిల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

జియోట్యాగింగ్ పరిశీలన

ప్రజాశక్తి-గూడూరు రూరల్ :గుడ్లూరు మండల పరిధిలోని బసిరెడ్డిపాలెం గ్రామంలో ప్రస్తుతం సచి వాలయం ఉద్యోగులు ,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమం హౌస్ హోల్డ్ జియోట్యాగింగ్ "కార్యక్రమాన్ని శుక్రవారం గుడ్లూరు ఎంపిడిఒ వై. వెంకటేశ్వరరావు పరిశీలించారు. వారికి కొన్ని సలహాలు, సూచనలు చేశారు. ఎంపిడిఒ వెంట హౌసింగ్ ఎ.ఈ. వెంకటేశ్వర్లు ,గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు మాలకొండా రెడ్డి ఉన్నారు.

నరేంద్రబాబుకు రాష్ట్ర స్థాయి అవార్డు

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక భక్తవత్సలనగర్ కెఎన్ఆర్ నగరపాలక ఉన్నత పాఠశాలలో 10 ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్ సి సి సెకండ్ ఆఫీసర్ గుండాల నరేంద్ర బాబు రాష్ట్ర స్థాయి అవార్డు అందు కున్నారు. ఈనెల 24వ తేది ఎన్ సి సి దినోత్సవం సందర్భంగా ఆంధ్రా,తెలంగాణ రాష్ట్రాల ఉమ్మడి ఎన్ సి సి డైరెక్టరేట్ సికింద్రాబాద్ లోని మెహదీపట్నంలో నిర్వహిం చనున్న కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి అవార్డుకు గుండాల నరేంద్ర బాబును ఎన్ సి సి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ వి. మధుసూదన్ రెడ్డి ఎంపిక చేశారు. ఈ ఎంపికకు సంబంధించిన ఉత్తర్వులు గురువారం జిల్లా కేంద్రానికి చేరాయి. తమ పాఠశాలలో పనిచేస్తున్న అధ్యాపకుడిగి ఈ గుర్తింపు లభించడంతో కెఎన్ఆర్ నగరపాలక ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎం విజయ ప్రకాష్ రావు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులు స్వీకరణ

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరులోని తిక్కవరపు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంగ్లీషు సబ్జెక్టు జూనియర్ లెక్చరర్ అతిథి అధ్యాపకునిగా పనిచేసేందుకు ఆసక్తిగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిం చారు. వివరాలకు కళాశాల ప్రిన్సిపాల్ ఓరుగంటి వెంకటేశ్వరరావును సంప్రదించాలని కోరారు. ఇంగ్లీషు సబ్జెక్టులో 50 శాతం మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసి ఉండాలన్నారు. ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో హాజరుకావాలన్నారు.

ఇద్దరు కార్యదర్శులు సస్పెన్షన్

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :పంచాయతీ నిధుల కుంభకోణంలో ఇద్దరు సెక్రెటరీలు స స్పెన్షన్ కు గురయ్యారు. వైసిపి పాలనలో ముత్తుకూరు మండలం క ష్ణపట్నం పంచాయతీలో దాదాపుగా రూ. 6 కోట్ల నిధులు గో ల్మాల్ అయ్యాయి. దీంతో "కష్ణపట్నంలో వైసిపి నేత చేతివాటం..రూ. కోట్లు అభివద్ధి నిధులు మాయం" అ నే శీర్షికలతో అక్టోబర్ నెల 14వ తేదీన "ప్రజాశక్తి"లో వార్త ప్రచురితమైంది. ఈ వార్తకు స్పందిం చిన జిల్లా కలెక్టర్ ఆనంద్ చేపట్టిన విచారణలో కష్ణప ట్నం పంచాయతీలో నిధులు దుర్వి నియోగం అయిన ట్లు నిర్ధారణ అయింది. దీంతోకష్ణపట్నం పంచాయ తీ కార్యదర్శులను సస్పెం డ్ చేశారు.

వైసిపి నేతపై చర్యలు ఏవీ ?

ఎస్‌టి మహిళా సర్పంచ్‌ని అడ్డం పెట్టుకొని స్థానిక వైసిపి నాయకులు ఈ కుంభకోణానికి పాల్పడినట్లు క ష్ణపట్నం పంచాయతీ కోడై కూస్తోంది. వైసీపీ నేత అవినీ తి అక్రమాలకు సహకరించిన కార్యదర్శులపై శాఖా పర మైన చర్యలు తీసుకోవడం హర్షదాయకమే. అయితే ఈ కుం భకోణంలో ప్రధాన సూత్రదారి, ప్రజాధనాన్ని దోచుకున్న వైసీపీ నేతపై చర్యలు తీసుకోకపోవడం పట్ల కష్ణపట్నం ప్రజలు అసంతప్తి వ్యక్తం చేస్తున్నా రు.

కార్మికులు- ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు

నగరపాలక సంస్థలో కార్మికుల,ఉద్యోగుల సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణి తగదని, ప్రభుత్వం స్పందించి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని పాత మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు నిరసన ధర్నా చేశారు. గురువారం నగరపాలక సంస్థలో పనిచేయుచున్న 10,14,18 శానిటరీ డివిజన్ల పారిశుద్ధ్య కార్మికులు , డ్రైవర్లు చేపట్టిన నిరసన కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ నగర కార్పొరేషన్‌లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వ బ్యాంకుల నుంచి రుణాలు పొందేందుకు కమిషనర్ బ్యాంకు అధికారులకు హామీలు ఇవ్వాలన్నారు. కరోనా వారియర్స్‌గా చెప్పుకుంటున్న కార్మికుల పట్ల ప్రభుత్వం చిన్న చూపు తగదన్నారు. కార్పొరేషన్‌లో పనిచేస్తున్న కార్మికుల్లో 90 శాతం పారిశుద్ధ్య కార్మికుల జీతాలు వడీ, తండల వ్యాపారుల వద్దకే వెళుతున్నాయని, తీవ్ర అప్పుల భారంతో అల్లాడుతున్నారన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ లో కార్మికులు ఉద్యోగులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. పలుమార్లు అధికారులు పాలకుల దష్టికి సమస్యలు తీసుకువెళ్లిన ఉదాసీనంగా వ్యవహరి స్తుండడం సిగ్గుచేటన్నారు. యూనియన్ నగర నాయకులు బి. చంద్రమ్మ మాట్లాడుతూ చలి,వానల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ పనిచేస్తున్నారని, ప్రతి సంవత్సరం ఇచ్చే బట్టలు, చెప్పులు, నూనెలు,రెయిన్ కోట్లు, బూట్లు, రక్షణ పరికరాలు పనిముట్లు ఇవ్వకపోవడం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నదన్నారు. నిర్లక్ష్య ధోరణి విడనాడకపోతే నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు. డివైఎఫ్ఐ నగర కార్యదర్శి బీపీ నరసింహ,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు ఆర్ఎం సునీల్ కుమార్,ఎం అశోక్, డ్రైవర్స్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు జయ కుమార్,మనోజ్, యూనియన్ నాయకులు లోకేష్, శ్రీనివాసులు, యోహాన్, రూబిన్,జ్యోతి,దానమ్మ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న కారొరేషన్ కార్మికులు, ఉద్యోగులు


'వియస్‌యు'లో ఘనంగా మత్స్య దినోత్సవం

ప్రజాశక్తి -వెంకటాచలం

విక్రమ సింహపురి యూనివర్సిటీ లోని మెరైన్ బయోలజీ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్. విజయ భాస్కర రావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'సముద్ర జీవరాసుల పరిరక్షణ అవసరమన్నారు. సముద్రంలో చేపలను గుర్తించడానికి రిమోట్ సెన్సింగ్ సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. రిమోట్ సెన్సింగ్ ఉపయోగించడం వల్ల మత్స్యకారులు చేపలను తక్కువ సమయంలో సులభంగా గుర్తించడానికి ఎక్కువ సముద్ర ఉత్పత్తులను పొందవచ్చని తెలియజేశారు. సముద్ర ఉపరితల ఉష్ణోగ్రత ఉష్ణోగ్రతలలో మార్పుల పైన పరిశోధనలు కొనసాగించాలని సూచించారు.విశిష్ట అతిథిగా రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత హాజరై మాట్లాడారు. "మెరైన్ బయోలజీ విభాగం పరిశోధన మరియు శిక్షణ కార్యక్రమాల ద్వారా మత్స్యకారుల జీవితాలను మెరుగుపరచడంలో ప్రముఖ పాత్ర పోషిస్తోంది" అని వివరించారు. గౌరవ అతిథిగా శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస్, ఆధునిక సాంకేతికత వినియోగం సముద్ర వనరుల సమర్థ వినియోగం" గురించి వివరించారు. ఈ సందర్భంగా క్విజ్, వ్యాసరచన, సెమినార్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు ఉపకులపతి విజయ్ భాస్కరరావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్.విజయ, విభాగ అధిపతి డాక్టర్ హనుమారెడ్డి, డాక్టర్ సిహెచ్. వెంకట్రాయులు డాక్టర్ ఎస్ బి. సాయినాథ్, విద్యార్థులు ఉన్నారు.



మెమొంటోలు అందజేస్తున్న ఉపకులపతి ఎస్ విజయ్ భాస్కరరావు



కసుమూరు దర్గాలో పూజలు చేస్తున్న సినీ నటుడు సుమన్


కసుమూరు దర్గాలో సినీ నటుడు సుమన్ పూజలు

ప్రజాశక్తి -వెంకటాచలం

సినీ నటుడు సుమన్ గురువారం జిల్లాకు వచ్చారు. ఆయన వెంకటాచలం మండలంలోని కసుమూరు దర్గాను దర్శించున్నారు. అక్కడ జరుగుతున్న గ్రంథమహోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు దర్గా నిర్వాహకులు మర్యాదలు చేశారు.

ఆర్‌టిసి ఉద్యోగికి రక్షణ కల్పించాలి


ప్రజాశక్తి-కందుకూరు : ఇటీవల జరుగుమల్లి మండలం కామేపల్లి గ్రామంలో విధి నిర్వహణలో ఉన్న ఆర్‌టిసి కండక్టర్ సుహాసినిపై భౌతిక దాడికి జరిగిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో గురువారం కందుకూరులోని సుహాసిని ఇంటికి వెళ్లి ఉమ్మడి ప్రకాశం జిల్లా యాదవ జెఎసి వ్యవస్థాపక అధ్యక్షులు మిరియం శ్రీనివాసులు పరామర్శించారు. దాడికి గురై ఇంటి వద్ద విశ్రాంత తీసుకుంటున్న సుహాసినికి అండగా ఉంటామని శ్రీనివాసులు తెలిపారు. బాధితురాలు నిందితుడు జైలు నుంచి బయటకు వస్తే తన ప్రాణానికి హాని ఉందనిభయపడుతుందని, ఈ నేపథ్యంలో పోలీసులు సుహాసినికి రక్షణ కల్పించాలన్నారు. ఇటీవల ప్రకాశం జిల్లాలో యాదవులపై అనుమానస్పద మరణాలు, భౌతిక దాడులు పెరిగిపోయాయన్నారు. నెల రోజుల కిందట పొన్నలూరు మండలం చెరుకూరు గ్రామానికి చెందిన యాదవ విద్యార్థిని,క్రీడాకారిణి మరణిస్తే సొంత నియోజకవర్గంలో యాదవ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థిని కుటుంబాన్ని మంత్రి బాల వీరాంజనేయ స్వామి పరామర్శించకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. చీరాలలో పులి శ్రీనివాస్ యాదవ్ మరణిస్తే అది అనుమానస్పద మరణంగానే మిగిలిందన్నారు. కుటుంబ సభ్యులు ఇవి హత్యలు అంటుంటే పోలీసు వారు మాత్రం యాక్సిడెంట్ గా చూపిస్తున్నారని వీటన్నిటిపై పోలీసు అధికారులు పూర్తిస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని కలసి యాదవుల మరణాలపై పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై, మంత్రి స్వామి వ్యవహరిస్తున్న తీరుపై ఫిర్యాదు చేస్తామని తెలిపారు.



'మెడికవర్'లో ఆధునిక వైద్య సేవలు

ప్రజాశక్తి-నెల్లూరు

మెడికవర్ వైద్యశాలలో ఎండోబ్రో న్చియల్ అల్ట్రాసౌండ్ విధానంతో చికిత్సలు 50కి పైగా విజయవంతంగా పూర్తి చేసినట్లు ఇంటర్వెన్షనల్ పల్మోనాలజిస్టు, క్రిటికల్ కేర్ స్పెషలిస్టు డాక్టరు కాటంరెడ్డి కౌషిక్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మెడికవర్ వైద్యశాలలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ మెడికవర్ వైద్యశాలలో అధునాతన పల్మనరీ డయాగ్నస్టిక్స్ అందుబాటులో ఉందన్నారు. ఈబియుఎస్ విధానంతో క్యాన్సర్లు, క్షయవ్యాధి, ఛాతీలో విస్తరించిన శోషరస కణువులు లేదా ద్రవ్యరాశికి సంబంధించిన ఇతర పరిస్థితులతో సహ ఊపిరితిత్తుల వ్యాధులను నిర్ధారించడానికి దోహద పడుతుందన్నారు. ఈ విధానం నిర్వహించడానికి ఉపయోగించే ఇన్వాసివ్ ప్రక్రియ, అత్యాధునిక సాంకేతికత తమ వైద్యశాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ పరీక్షా విధానం వల్ల ముందస్తు రోగనిర్ధారణలను, రోగి సంరక్షణ, ఫలితాలను మార్చడానికి వీలు కలుగుతుందన్నారు. "ఈ మైలురాయిని చేరుకోవడానికి తనకు సహకరించిన తన బందం సహాయసహకారాలు ఎన్నటికీ మరువలేనివన్నారు. ఈబియుఎస్ సంక్లిష్టమైన ఊపిరితిత్తుల పరిస్థితులను ఖచ్చితత్వంతో గుర్తించడానికి రోగులకు సకాలంలో సమర్థవంతమైన చికిత్సలను నిర్ధారించేందుకు దోహదపడుతుందన్నారు.



సురేష్‌రెడ్డి ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి-నెల్లూరు :రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ ప్రతిష్టను పెంచేందుకు కషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ కొనకళ్ల నారాయణ రావు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నెల్లూరు జోన్ చైర్మన్ గా సన్నపరెడ్డి సురేష్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, వంశీ రెడ్డి, సన్నపరెడ్డి దయాకర్ రెడ్డి , ఉండపల్లి భరత్ కుమార్ యాదవ్, కర్నాటి ఆంజనేయ రెడ్డి, నాగరాజారెడ్డి హిందూపూర్ శ్రీనివాస్ రెడ్డి, మల్లికార్జున యాదవ్ వాకాటి నారాయణ రెడ్డి, రాధాకష్ణారెడ్డి, గంగినేని కష్ణయ్య, రాజేశ్వరమ్మ, గోలి మధుసూదన్ రెడ్డి , నెల్లూరు జోన్ ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ మురళి బాబు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.వెంకటేశ్వర రావు ఉన్నారు



ఆర్‌టిసి ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, సురేష్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-ఉదయగిరి: రెండవ దశ ఇంటర్ కాలేజీ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో ఉదయగిరి ఎస్ఎంజి ఆర్ విద్యార్థుల సత్తా చాటారని అసోసియేట్ డీన్ కృష్ణారెడ్డి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో అభినంద సభ నిర్వహించి ఆయన మాట్లాడుతూ కళాశాలలో రెండవ సంవత్సరం, మూడవ సంవత్సరం మొదటి సెమిస్టర్ చదువుచున్న వ్యవసాయ విద్యార్థుల ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం బాపట్ల వ్యవసాయ కళాశాలలో జరిగిన క్రీడా పోటీల్లో విజయం సాధించారన్నారు. లిటరరీ మీట్ 2024 -25 సంవత్సరానికి జరిగిన పోటీలలో మొత్తం యూనివర్సిటీలో 18 టీములు పాల్గొనగా బాల్ బ్యాడ్మింటన్‌లో చాంద్‌బి, హరిప్రియ, పూర్ణిమ, యశశ్రీ, వెంకట నాగలక్ష్మి, భూమిక మొదటి బహుమతి పొందగా గ్రూప్ సాంగ్ లో సింగింగ్ చైతన్య సత్య సమీరా, నాగజ్యోతి, జీవన రెండవ బహుమతి గెలుపొందగా ఎస్సే రైటింగ్ తెలుగు లో నందిని పోస్టర్ మేకింగ్ లో నాగజ్యోతి చెస్ లో పల్లవి ఇంటర్ యూనివర్సిటీలో స్థానం సంపాదించారన్నారు. కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది డాక్టర్ గోపికృష్ణ, డాక్టర్ సునీత జాతీయ సేవా పథకం అధికారి డాక్టర్ జి.రమేష్ ఫిజికల్ డైరెక్టర్ రమణ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కమల ప్రియ డాక్టర్ శోభ డాక్టర్ క్రాంతి డాక్టర్ అశోక్ డాక్టర్ హరీష్ డాక్టర్ సూర్య డాక్టర్ భార్గవి బోధన, బోధ నేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



మాచవరంలో చైతన్య సభ

ప్రజాశక్తి-కందుకూరు: నియోజకవర్గం మాలల చైతన్య సభలలో భాగంగా గురువారం 81వ రోజు మాలల చైతన్య సభ కందుకూరు మండలం మాచవరం గ్రామంలో మాలల చైతన్య సభ నిర్వహించారు. మాలల చైతన్య సభకు మేడబలిమి శ్రీనివాసులు అధ్యక్షత వహించగా, ముఖ్య అధితులుగా కందుకూరు నియోజకవర్గ మాల ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రమేష్ , మాల ఉద్యోగుల సంఘ గౌరవ సలహాదారులు డి సి హెచ్ మాలకొండయ్య , మాల ఉద్యోగుల సంఘ కార్యదర్శులు మద్దులూరి రమణయ్య, గేరా సంగ్రామ్,వలేటివారి పాలెం మండల కన్వీనర్ లింగాబత్తిన బాలాజీ , మదన గోపాలపురం గ్రామ కన్వీనర్ మన్నెం కిరణ్ ,ఆర్టీసీ ఉద్యోగులు రమణయ్య, కందుకూరు నియోజకవర్గ కో -ఆర్డినేటర్ చనమాల కోటేశ్వరరావు లు ఎస్సీ రిజర్వేన్ల వర్గీకరణ, క్రిమిలేయర్ లను అమలు జరగకుండా మాలలంతా ఐక్యతతో ఎదుర్కోకపోతే మాలల మనుగడ ఈ దేశంలో అసాధ్యమన్నారు. ఈనెల 24న కందుకూరులో జరుగు మాలల మహా గర్జన బహిరంగ సభకు మాచవరం గ్రామం నుంచి వందలాదిగా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.


సభలో పాల్గొన్న నాయకులు

సౌత్ జోన్ కబడ్డీ పోటీలకు శ్రీవివేక విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు: ఈనెల 19వ తేదీన ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంలో జరిగిన మహిళ కబడ్డీ పోటీలలో కందుకూరు శ్రీ వివేక విద్యార్థులు సత్తా చాటారు. సౌత్ జోన్ జట్లుకు విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను అభినందించే కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ ఆంధ్రకేశరి విశ్వవిద్యాలయంలో నిర్వహించిన మహిళ కబడ్డీ పోటీలలో శ్రీవివేక డిగ్రీ కళాశాల విద్యార్థినులు సిహెచ్ పూజిత, బి స్వాతి మంచి నైపుణ్యాలను ప్రదర్శించి జట్టుకు ఎంపికయ్యారు. త్వరలో జరగనున్న ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం జట్టులో ప్రాతినిత్యం వహిస్తున్నారని చెప్పారు. మంచి ప్రవీణ్యం ప్రదర్శించి శ్రీవేక డిగ్రీ కళాశాలకు ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయానకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆయన కోరారు. అభినందన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు ,డైరెక్టర్లు జీ బాలభాస్కర్ ,బి నరేంద్రబాబు, కళాశాల ప్రిన్సిపల్ అబ్బురి వెంకటేశ్వర్లు, ఫిజికల్ డైరెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, డిగ్రీ కళాశాల ఇన్‌ఛార్జి బి. శ్రీనివాసులు, ఏఓ ఎం వెంకట్రావు, తదితరులు పాల్గొని అభినందించారు.


ఎంపికైన శ్రీవివేకా విద్యార్థులు వీరే

జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్తలు

ప్రజాశక్తి-మర్రిపాడు: కృష్ణాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఎస్‌కె .మష్కుర్ అహమ్మద్ ఇస్కపల్లి గ్రామంలో వ్యాధులు ప్రబలకుండా వైద్యశిబిరం నిర్వహించి రోగులకు బి.వి, షుగర్, జ్వరాలకు సంబందించిన పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కీటక జనీత వ్యాధులైన డెంగీ, మలేరియా, చికెన్ గున్యా, జ్వరాల గురించి, నీటిద్వారా వచ్చే టైఫాయిడ్ జ్వరం గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్ సి డి3.0 లో భాగంగా వైద్యసిబ్బంది ఇంటి వద్దనే 18 సంవత్సరాలు పైపడిన వారికి అసంక్రమిత వ్యాధుల పరీక్షలు నిర్వహించి అవసరమైన వారిని పెద్ద ఆసుపత్రికి పంపుతామని తెలిపారు. ఆర్ బి ఎస్ కే బి సి జి వ్యాక్సినేషన్ ,టి.బి వ్యాధి ,ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ గురించి ప్రభుత్వ ఆసుపత్రులలో అందుతున్న వైద్యసేవలు గురించి వివరించారు.,ఆరోగ్య విస్తరణ అధికారి ఎస్కె జావిద్ పర్యవేక్షణ లో గ్రామములో లార్వా ,ఫివర్ సర్వే నిర్వహించి మురికినీరు నిలువ ఉన్న ప్రాంతాలలో అబెట్,మడ్డి ఆయిల్ పిచికారీ నిర్వహించారు.కార్యక్రమంలో స్థానిక ఎం ఎల్ హెచ్ పి స్వప్న, హెల్త్ అసిస్టెంట్లు కాజా ముబారక్ రమణయ్య ఏఎన్ఎం దీనమ్మ ఆశాలు పాల్గొన్నారు.


వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

టిడ్కో ఇళ్లు పరిశీలన

ప్రజాశక్తి-కావలి: పట్టణంలోని మద్దూరు పాడులో ఉన్న టిడ్కో గృహాలకు వివిధ బ్యాంకులవారు బకాయిలు ఉన్నాయని, నోటీసులు వారి ఇళ్లకు అంటించిన విషయం స్థానికులు కావలి జనసైనికులకు తెలిపారు. ఈ విషయాన్ని టీడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ తెలిపారు. వారి ఆదే శాల మేరకు టిడ్కో ఇళ్లను జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో శుక్రవారం పరిశీలించారు. ఇక్కడ ఉన్న గృహాల యజమానులు వివిధ సమస్యలు తెలిపారు. తాము నిరుపేదలం. ప్రభుత్వం ఉచితంగా ఇళ్లను ఇస్తుందని అనుకున్నామని, మరి కొందరు తిరిగి కంతులవారీగా డబ్బులు కట్టాలని తెలుసు గాని,వడ్డీ కట్టాలనే విషయంతెలియదన్నారు. ,మరికొందరు మాకు ఇల్లు శాంక్షన్ చేశారు కానీ రిజిస్ట్రేషన్ చేసి మాకు హ్యాండ్ ఓవర్ చేయలేదని కొందరు తెలిపారు. కొందరు మాట్లాడుతూ, తూర్పు భాగంలో వ్యవసాయ చెరువు వల్ల నీళ్లు వెనకకు రావటం వలన గ్రౌండ్ ఫ్లోర్లో ఉండలేకపోతున్నామని తెలిపారు. పాములు బెడద విపరీతంగా ఉందన్నారు. నీళ్లు సక్రమంగా రోజు రావడం లేదని తెలిపారు. జనసేన నాయకులు మాట్లాడుతూ ,కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డికి చెబుతామన్నారు. రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ వస్తారని, తగు న్యాయం చేస్తారని తెలిపారు. ఆయన వెంట సీనియర్ నాయకు లు తోకల వెంకటేశ్వర్లు, పాలడుగు వెంకటేశ్వ రరావు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, షేక్ షమీ, కళ్యాణ్, భాస్కర్, వినోద్, శ్రీను, గణేష్ తదితరులున్నారు.

మినీ గోకులాలకు కొలతలు

ప్రజాశక్తి-అనంతసాగరం: మండలానికి 61 మినీ గోకులాలు మంజూరయ్యాయి. సోమశిల, పడమటి కంభంపాడు గ్రామంలో మినీ గోకులాలకు ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్ నరసింహ కొలతలు వేశారు. సోమశిల 6, పడమటి కంభం పాడు 8 మినీ గోకులాలు మంజూర య్యాయ న్నారు . గోకులాల పనులను త్వరితగతినపూర్తి చేయాలని గ్రామ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్‌కు సూచించారు.

రెవెన్యూ ఆఫీస్ ఆవరణలో పెట్రోల్ బంక్ నిర్మాణం వద్దు..

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు రెవెన్యూ ఆఫీస్ అవరణలో పెట్రోల్ బంకు నిర్మాణం చేయాలని చేస్తున్న ప్రయత్నాలను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ కందుకూరు నియోజకవర్గం అభివృద్ధి మండలి ఆధ్వర్యంలో గురువారం తహశీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. పెట్రోల్ బంకును దాదాపు పది పైగా ప్రభుత్వ ఆఫీసులున్న ప్రాంగణంలో ఎర్పాటు చేయాలని చూడటం సరైనది కాదు. ప్రభుత్వం వారు చెబుతున్నట్లు రెవెన్యూ పరిధిలోని ఈ బంకును నిర్మించాలని అనడం ఆక్షేపనీయం. పెట్రోల్ బంకు నిర్మాణం వలన ప్రభుత్వ ఆఫీసుల కార్యకలాపాలకు తీవ్ర విఘాతం కలుగుతుంది. అదేవిధంగా శతాబ్దాల చరిత్ర కలిగిన చెట్లను నరకడం వల్ల పర్యావరణానికి తీవ్రమైన హాని ఏర్పడుతుందని తహశీల్దార్‌కు వినతిత్రంలో పేర్కొన్నారు.. ముఖ్యంగా నిత్యం రద్దీ ట్రాఫిక్ ఉన్న ఓవీ రోడ్డుకి ఆనుకుని ఉన్నటువంటి ఈ ప్రాంతంలో పెట్రోల్ బంకు నిర్మాణం చేయటం వలన చుట్టూ ప్రభుత్వ ఆఫీసులకు గాని నివాస ప్రాంతాలకు గాని దగ్గరలో ఉన్న ప్రభుత్వ ,ప్రయివేటు పాఠశాలలు గాని రక్షణ ఉండదు. నిత్యం ట్రాఫిక్ వల్ల అనేక ఇబ్బందులు ఏర్పడి పాదాచారులకు సురక్షితం లేకుండా పోతుందని, రోడ్డు సైడ్ ఉన్న చిరు వ్యాపారుల జీవనోపాధి కోల్పోతారని అభివృద్ధి మండలి తెలిపింది.. తహశీల్దార్ స్పందిస్తూ గతంలోనే పెట్రోల్ బంకునకు నిర్మాణానికి అన్ని అనుమతులు రెవెన్యూ సిబ్బంది మంజూరు చేసి ఉన్నదని,ఈ బంక్ నిర్మాణం రెవెన్యూ భూమి పరిధిలోనే నిర్మాణం చేయవలసినదని తెలిపారు. అభివృద్ధి మండలి కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాల దష్ట్యా మేము దీనిని నిరసిస్తున్నామని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సరైన చర్యలు తీసుకొని,రెవెన్యూ ప్రాంతంలో మరొకచోట ప్రజలకు ఇబ్బంది లేని ఎక్కడైన పెట్రోల్ బంకు నిర్మాణం చేసుకొనుటకు కమిటీకి ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపారు. కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గ అభివృద్ధి మండలి సభ్యులు తోకల వెంకటేశ్వర్లు, పులిచెర్ల వెంకట సుబ్బారెడ్డి, అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, చింతర బోయిన నరేష్, సిహెచ్ గోపాల్,రేణమాల అయ్యన్న, డి ఆదిలక్ష్మి, టి కష్టారావు, జె. నరసింహ, యు. మాధవ రావు, ఎం శ్రీను, ఎస్ కె ఖుద్దీస్, ఎస్‌డి రబ్బాని, ఎస్‌కె రహమతుల్లా, బి.నాగరాజు, ఎస్‌కె మస్తాన్ పాల్గొన్నారు.


తహశీల్దార్‌తో మాట్లాడుతున్న పెద్దలు

నిరుద్యోగులకు గొప్ప అవకాశాలు

ప్రజాశక్తి-ఉదయగిరి

కేంద్ర ప్రభుత్వం దీనదయాళ్ ఉపాధ్యాయ్ గ్రామీణ కౌసల్య యోజన రాష్ట్ర ప్రభుత్వం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సీడ్ ఎ పి సహకారంతో ఉపాధి హామీ జాబ్ కార్డు ఉన్న కుటుంబంలోని యువత నైపుణ్యాభివృద్ధికి 31 ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ పొందచ్చని ఎంఎల్‌ఏ కాకర్ల సురేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అర్హత గల వ్యక్తి వారి కుటుంబ సభ్యులలో ఎవరైనా ఉపాధి హామీ పథకం కింద గత ఆర్థిక సంవత్సర కాలంలో 100 రోజుల పనిని పూర్తి చేసుకున్నవారు. 10వ తరగతి ఆ పైనా లేదా ఐటిఐ పూర్తి చేసినవారు. 18 నుండి 45 సంవత్సరాలు ఉన్న వారు అర్హులన్నారు. కోర్సు వ్యవధి 90 - 120 రోజులు ఉంటాయన్నారు. శిక్షణలో స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్, అకౌంటింగ్, మార్కెటింగ్, ప్లంబింగ్, ఎలక్ట్రికల్ వంటి 31 వివిధ కోర్సులు ఉంటాయన్నారు. శిక్షణ స్థలం మహిళలకు- నెల్లూరు నగరం పురుషులకు-కందుకూరు లో సౌకర్యాలు ఉచిత భోజనం, వసతి, 2 జతల యూనిఫాం, రోజుకు 300 రూపాయల వేతనం. శిక్షణ విజయవంతంగా పూర్తయిన వారికి సర్టిఫికేట్ ఇవ్వడంతోపాటు వేతనం 90 రోజులకు, రోజుకు 300 చొప్పున రూ.27,000 చెల్లించడం జరుగుతుందన్నారు. నమోదు కోసం మీ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్‌ని సంప్రదించగలరు లేక పూర్తి వివరాలు నమోదు సహాయం కోసం ఉదయం 9 నుంచి సాయంత్రం 9 గంటల లోపల వింజమూరు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రం 7989722341, 9701487419.మొబైల్ నంబర్ల ను సంప్రదించాలని కోరారు.

ఆత్మకూరులో సిసి కెమెరాల ఏర్పాటు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో నేర నిర్మూలన చర్యల్లో భాగంగా అవసరమైనచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం మున్సిపాలిటీలో పలు ప్రాంతాలను ఆత్మకూరు సిఐ గంగాధర్, ఎస్ఐ జిలాని గురువారం పరిశీలించారు. సీసీ కెమెరాల టెక్నీషియన్ మన్సూర్ తో కలిసి నెల్లూరు పాలెం సెంటర్ నుండి ఆత్మకూరు పట్టణ ప్రధాన బజార్, సత్రం సెంటర్ వరకు మొత్తం పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ గంగాధర్ మాట్లాడుతూ ఎస్‌పి కృష్ణకాంత్ ఆదేశాలతో ఆత్మకూరు డిఎస్‌పి వేణుగోపాల్ సూచనలతో పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. గతంలో ఏర్పాటు చేసిన వాటిలో పనిచేయని సీసీ కెమెరాలను మరమ్మతులు చేసి, కొన్ని కొత్త వాటిని ఏర్పాటు చేసి మొత్తం కెమెరాలు పనిచేసే విధంగా సిద్ధం చేస్తున్నామని తెలిపారు. పట్టణంలోకి వచ్చే వ్యక్తులు పోయే వ్యక్తులు కనిపించే విధంగా ఈ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీంతో ఆత్మకూరు పట్టణం మొత్తం సీసీ కెమెరాల నిఘా నీడన ఉంటుందన్నారు. మున్సిపల్ పరిధిలో ఎటువంటి నేర కార్యక్రమాలు జరిగిన వాస్తవ పరిస్థితి తెలుసుకునేందుకు ఈ సీసీ కెమెరా వ్యవస్థ ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రధాన వీధిలో సిసి కెమెరాలు ఏర్పాటుకు పట్టణ ఆర్యవైశ్య అసోసియేషన్ తరపున రూ.50వేలు అందించారని వారి సహకారానికి ధన్యవాదాలు తెలుపుతూ వాటిని కెమెరాల ఏర్పాటుకు ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. ఐదు రోజులలో ఆత్మకూరు పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు పూర్తిస్థాయిలో సిద్ధం చేస్తామన్నారు.


మాట్లాడుతున్న సిఐ

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-ఉదయగిరి: స్థాని మండల శాఖ గ్రంథాలయంలో గురువారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా అధ్యాపక, ఉపాధ్యాయ సిబ్బందికి లైబ్రరీయన్ సునీల్ కుమార్ శాలువాతో సత్కరించారు. అనంతరం వారం రోజులు పాటు జరిగిన గ్రంథాలయ వారోత్సవాల్లో పలు పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కిరణ్ కుమార్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని ప్రతిరోజూ విద్యార్థులు గంటపాటు గ్రంథాలయంలో పుస్తక పఠన గావించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కోరారు. కార్యక్రమంలో రిటైర్డ్ లైబ్రరీయన్ ఫజురుల్లా పాల్గొన్నారు.


ఉదయగిరిలో

ప్రజాశక్తి-ఎంఎస్‌పేట: మండల పరిధిలోని నిర్వహించబడుతున్న శాఖా గ్రంథాలయం లైబ్రేరియన్ ఓ శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో స్థానిక ఏపీ మోడల్ స్కూల్ కాలేజీ ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ హుస్సేన్ పీరా అధ్యక్షతన గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభ నిర్వహించారు. ఈ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వకృత్వం, దేశభక్తి గేయాల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గ్రంథాలయంలో సభ్యులుగా చేరి, పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పొందాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, నాణేల సేకరణ కర్త ఎండి వాయిజ్, చలపతిరావు, మోడల్ స్కూల్ గ్రంథాలయ నిర్వహకులు వేణు పాల్గొన్నారు.


ఎంఎస్‌పేటలో

విద్యార్థికి సైకిల్ వితరణ

ప్రజాశక్తి- వరికుంటపాడు: మండలంలోని విరువూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న గుబిలి తరుణ్ తేజకు అదే పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న పి. స్నేహలత దాతృత్వంతో గురువారం ప్రధానోపాధ్యాయురాలు బి రమాదేవి సైకిల్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు స్నేహలత మాట్లాడుతూ గుబిలి తరుణ్ తేజ చిన్నతనం నుంచి చదువులో ప్రతిభ చూపిస్తుండడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ చదువుకొని ఇదే తరహాలో ప్రతిభ చూపిస్తూ చదువులో రాణించాలని సూచించారు. దాదాపు కాలనీ నుంచి కిలోమీటర్ దూరం నడిచి వస్తున్న ఆ విద్యార్థికి సైకిల్ అవసరమని గుర్తించి అందజేశారు. ఉపాధ్యాయురాలికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హాజరత్, చంద్ర శ్రీనివాసులు, రాజేశ్వరరావు, సురేఖ, ఉషారాణి పాల్గొన్నారు.


సైకిల్ అందజేస్తున్న దాత

సామూహిక ప్రదర్శన క్షేత్రాలు సందర్శన

ప్రజాశక్తి-కలిగిరి : మండలంలోని వెలగపాడు రైతుసేవాకేంద్రం పరిధిలోని కొత్తూరులో నెల్లూరు ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం వారి గ్రామ దత్తత కార్యక్రమంలో భాగంగా మినుము పంటలో సామూహిక ప్రథమశ్రేణి ప్రదర్శన క్షేత్రాలను గురువారం సందర్శించారు. మినుము పంటలో పొగాకు లద్దె పురుగు మరియు ఆకు మచ్చ తెగులు గుర్తించారు. కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ జివిఎల్. శివజ్యోతి మాట్లాడుతూ పొగాకు లద్దె పురుగు నివారణకు ఎకరాకు 200 మీ.లి. నోవల్యూరాన్ మరియు ఆకు మచ్చ తెగులు నివారణకు టెబుకోనజోల్ ఎకరాకు 200 మీ.లీ. 200 లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు శాస్త్రవేత్తలు డాక్టర్ ఏస్. లోకేష్ బాబు, విజయ్ కుమార్ నాయక్,కిరణ్ కుమార్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి ఏం.సురేష్, వీఏఏ వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.


పొలంబడి నిర్వహిస్తున్న దృశ్యం


బహుమతి అందజేస్తున్న దృశ్యం

విద్యతోనే ఉన్నత శిఖరాలు

ప్రజాశక్తి-ఉదయగిరి

విద్యతోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుతారని ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని బిజ్జంపల్లి గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్ నవంబర్ 11 మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ చదవాలని ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అబుల్ కలాం ఆజాద్ మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ లాంటి నేతలతో కలిసి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. అనంతరం విద్యాశాఖ మంత్రిగా ఉంటూ దేశంలో విద్యను ప్రతి పౌరుడికి అందించేందుకు ఆయన కృషితోఅని గుర్తు చేశారు. రాష్ట్రంలో ముఖ్యంగా మెట్ట ప్రాంతంలో చదువుకుంటున్న ప్రతి విద్యార్థి కూడా ఉన్నత శిఖరాలకు అదేరోహించినప్పుడే మౌలానా ఆశయాలను నెరవేర్చిన వారవుతారని కొనియాడారు. అనంతరం ఆవాజ్ కమిటీ సీనియర్ నేత వ్యవస్థాపకులు ఎస్ ఎం బాషా తన సొంత నిధులతో 16 మంది విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు ప్రత్యేక గిఫ్ట్ లు అందరికీ ప్యాడ్లు ప్రశంస పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఆల్‌షిఫా చిన్నపిల్లల హాస్పిటల్ వైద్యులు అఖిల్ హీన, హెచ్ఎం నాయబ్ జిల్లా కమిటీ సభ్యులు గౌస్ బాషా, మర్రిపాడు ఉపాధ్యక్షులు ఎస్ డి రంతుల్లా, ఉదయగిరి మండల కమిటీ సభ్యులు నాయబ్, విద్యా కమిటీ చైర్మన్ కవిత, అవాజ్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్

కూనిపోగు రవి గత కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని స్థానిక డాక్టర్ బి.ఎస్.ఆర్ వైద్యశాల ఎండి డాక్టర్ షకీలా స్పందించి రూ.10 వేలు ఇచ్చి దాతృత్వాన్ని చాటుకున్నారు. అంతే కాకుండా సమీప భవిష్యత్తులో కూడా ఇంకా ఏదైనా సహాయ సహకారాలు అందించడానికి హామీ ఇచ్చారు. రవి


మాట్లాడుతున్న సిఐ

బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పోలీస్ సర్కిల్ పరిధిలో ఎవరైనా అక్రమంగా మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు సిఐ జి.గంగా ధర్ అన్నారు. గురువారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ మీడియా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం బెల్ట్ షాపుల నిర్మూలనకు ఆదేశాలు ఇవ్వడంతో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఆత్మకూరు సర్కిల్ పరిధిలో బెల్టు షాపుల నిర్మూలనకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని వారి పరిశీలనలో బెల్టు షాపులు పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. బెల్ట్ షాపులపై ఇప్పటికే పలు ప్రాంతాలలో దాడులు నిర్వహించి మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకుని వాటి నిర్వహిస్తున్న వారిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. పూర్తిస్థాయిలో బెల్టుషాపుల నిర్మూలనకు త్వరలో ఎక్సైజ్, పోలీస్ శాఖ జాయింట్ ఆపరేషన్ నిర్వహిస్తామని తెలిపారు. ఆయన వెంట ఎస్ఐ జిలానీ ఉన్నారు.

మాజీ ఎంఎల్ఎ అవినీతిపై విచారణ చేపట్టాలి

ప్రజాశక్తి-కావలి: జగనన్న కాలనీల పేరుతో సేకరించిన 192 ఎకరాల భూ కుంభకోణం పై సిబిసిఐడి దర్యాప్తు చేపట్టాలని, కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అసెంబ్లీలో కోరారు. గురువారం ఆయన అసెం బ్లీలో మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో కావలి చాలా ప్రశాంతమైన నియో జక వర్గమని, కానీ 2019 - 24 మధ్య కాలంలో విధ్వంసకర నియోజక వర్గంగా మారిందని తెలిపారు. జగనన్న కాలనీలు ఏర్పాటు చేయదలచిన ప్రాంతంలో కావలి మాజీ ఎమ్మెల్యే ముందస్తుగా రైతుల నుండి ఎకరా పొలంను కేవలం రూ.13 లక్షలకు కొనుగోలుచేసి, తనడ్రైవరు, ఇంట్లో పని చేస్తున్న వారి పేరు మీద రిజిస్టర్ చేయించడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే సతీమణి, ఆయన కుమార్తె బ్యాంకు అకౌంట్ల నుంచి డబ్బులుతీసి ఈరిజిస్ట్రేషన్లు చేయడం జరిగిందన్నారు. ఇన్ సైడ్ ట్రేడింగ్ చేయడం జరిగిందన్నారు. రైతుల వద్ద నుంచి ఎకరాను రూ.13 లక్షలకు కొన్న మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వానికి మాత్రం ఎకరాను రూ.50 లక్షలకు అమ్మారని తెలిపారు. భారీఅవినీతికి పాల్పడటం జరిగిందని తెలిపారు. ఈ వ్యవహారాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నించిన నాటి జిల్లా కలెక్టర్ ను ట్రాన్స్‌ఫర్ చేయించారన్నారు. మొత్తం 8779 మంది లబ్దిదారులు ఉండగా, కేవలం 1560 మాత్రమే కట్టడం జరిగిందని, మిగిలిన ఇల్లు ఇంకా పూర్తి చేయలేదని తెలిపారు. ఆ ఇళ్లలో కేవలం 15 మంది మాత్రమే చేరారన్నారు. భారీ అవినీతిపై సిబిసిఐడి విచారణ జరిపించాలని కోరారు. ఇది కొండ ప్రాంత మని, 11 అడుగుల మేర ఎత్తు ఉన్న ఈ ప్రాంతాన్ని చదును చేసి గ్రావెల్‌ను అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించారన్నారు. తద్వారా సొమ్ము చేసుకోవడం జరిగిందని తెలిపారు. సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు.



వాహనాలు తనిఖీ

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం, కోవూరుపల్లి జాతీయ రహదారిపై గురువారం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల రికార్డులను పరిశీలించామన్నారు. వాహనాలకు సరైన పత్రాలు ఉన్నాయా లేదా అని తనిఖీ చేపట్టినట్లు తెలిపారు. వాహనాలు నడుపుతున్న వారు సరైపత్రాలు వాహన దారుడు ప్రయాణ సమయంలో వాహనాలలో ఉంచుకోవాలని సూచించారు. సరైన పత్రాలు లేని పక్షంలో జరిమానా తప్పదని హెచ్చరించారు.


మాట్లాడుతున్న ఎంపిడిఓ

అర్హులైన లబ్దిదారులను గుర్తించండి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నూతన గృహాలకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులను గుర్తించాలని ఎంపీడీఓ శ్రీహరి ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాల యాల ఇంజినీర్ అసిస్టెంట్లకు గురువారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీహరి మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామ సచివాలయాల పరిధిలో సొంత గృహాలు లేని వారి వివరాలు ఆన్లైన్ ద్వారా సేకరించాలన్నారు . ఈ సర్వే గురించి గ్రామాలలో ప్రచారం చేయించి గృహాలు లేని వారి కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు సేకరించాలన్నారు. అర్హులైన వారికి గృహాలను మంజూరు చేసే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ పెంచలయ్య, వర్క్ ఇన్స్పెక్టర్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి-ఎంఎస్‌పేట: మండల పరిధిలోని గుడిపాడు, పెద్ద అబ్బిపురం గ్రామాల లోని రైతు సేవా కేంద్రాలలో మండల వ్యవసాయ అధికారిని టి రజిని ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో వ్యవసాయ అధికారిణి మాట్లాడుతూ వరి సాగులో ఎరువుల యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ పద్ధతులు, సేంద్రియ జీవన ఎరువుల ఉపయోగాలు, కాలిబాటల అవశ్యకత, కలుపు యాజమాన్యం, మొదలగు విషయాలు రైతులకు వివరించారు. కార్యక్రమంలో పెద్దబ్బీపురం గ్రామ సర్పంచ్ ఏ మాధవరెడ్డి, మంజుల, ప్రసాద్, ఎఇఒ చిరంజీవి, వెటర్నరీ అసిస్టెంట్ మసూద్, రైతులు

ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పటిష్టంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-కావలి: ప్రాణాలను సైతం లెక్క చేయకుండా, మత్స్య సంపదను కాపాడి, ఆర్థిక వనరులు చేకూర్చుచున్న మత్స్య కారులను వెంటనే ఎస్‌టి జాబితాలో చేర్చా లని, మత్స్య కార దినోత్సవాన్ని ప్రభుత్వం పటిష్టంగా అమలు చేయాలని, మత్స్యకార సంక్షేమ నాయ ‌కులు ఐ.సాయి ప్రసాద్ గురువారం ప్రకటనలో తెలిపారు. అకస్మాత్తుగా వచ్చే భీకర తుపాన్,ప్రళయాలకు, ప్రాణా లను సైతం లెక్క చేయకుండా మత్స్య సంపదను కాపాడి ఆర్థిక వనరులు చేకూర్చుచున్న మత్స్య కారులను వెంటనే ఎస్‌టి జాబితాలో చేర్చాలన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

ప్రజాశక్తి-విడవలూరు: మండల పరిధిలోని ఊటుకూరు పెద్దపాలెం గ్రామంలో గురువారం షార్ట్ సర్క్యూట్ జరగడంతో ఇల్లు పూర్తిగా కాలిపోయిందని గ్రామస్తులు తెలిపారు. సుమారు 15 లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగిందని అధికారులు స్పందించి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న బంగారం, డబ్బు పూర్తిగా కాలిపోయి ందన్నారు. ఎవరికి ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని గ్రామస్తులు తెలిపారు. అధికారులు స్పందించి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని వారు కోరారు.